క్లుప్తంగా

భక్తి శ్రద్ధలతో కైలాస గౌరీ నోము



నల్లకుంట: మాఘ మాసాన్ని పురస్కరించుకుని గాయత్రి బ్రాహ్మణ మహిళా సంఘం ఆధ్వర్యంలో న్యూ నల్లకుంటలోని శ్రీ సీతారామాంజనేయ సరస్వతి ఆలయ ప్రాంగణంలో కై లాస గౌరీ నోము నిర్వహించారు. శనివారం కై లాస గౌరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 200 మంది ముత్తైదువులకు పసుపు, కుంకుమ వాయినం ఇచ్చారు. సీహెచ్.లలితాకు మారి, కమల, రమ, లక్ష్మి, కవిత, ప్రగతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

కుసుమ హరనాథ ఆశ్రమం వార్షికోత్సవం



జయ ఏకాహములో పాల్గొన్న భక్తులు

నల్లకుంట: నల్లకుంట టీఆర్టీ కాలనీలోని కుసుమ హరనాథ ఆశ్రమం వార్షికోత్సవం ఘనంగా జరిగింది. శనివావరం ఉదయం 5 గంటలకు 'జయ హరనాథ జయ కుసుమ కుమారి జయ' ఏకాహము ప్రారంభం అయ్యాయి. ఈరోజు ఉదయం 10 గంటలకు 'కుసుమహరుల దివ్యలీలా కల్యాణం' ఉంటుందని ఆశ్రమం ప్రతినిధులు ప్రకటించారు. ఉదయం సుప్రభాతసేవ తదితర కార్యక్రమాలు ఉంటాయని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆశ్రమ నిర్వాహకులు కోరారు.

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం



అంబర్‌పేట: గోల్నాక డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా నిరంతరాయంగా కృషి చేస్తున్నట్లు డివిజన్ కార్పొరేటర్ లావణ్య శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. డివిజన్ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని కార్పొరేటర్‌గా ఎన్నికై రెండేళ్ల పూర్తయిన సందర్భంగా శనివారం ఆమె పేర్కొన్నారు. పలువురు స్థానిక బీఆర్ఎస్ నేతలు కార్పొరేటర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అవినీతిరహిత పాలన అందించేందుకు తనవంతు కృషి చేశానన్నారు. రాష్ట్ర మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ల సహకారంతో డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఆర్‌కె.బాబు, నర్సింగ్‌రావుయాదవ్, గోపాల్‌రెడ్డి, గోపాల్, రాజు, రవి, సోమేష్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ పర్యటన



కాచిగూడ: ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నట్లు కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని రహమత్‌బాగ్, మౌలానాఆజాద్‌నగర్ బస్తీలలో ఆమె పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బీజేపీ నేతలు రమేష్‌యాదవ్, సంతోష్ కుమార్, సుభాష్ పటేల్, భీమ్‌రాజ్, ఎస్.రవియాదవ్, ఆర్.సంతోష్, సూరి, రాము, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ముఠా జైసింహ తదితరులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాంనగర్ డివిజన్ బాగ్‌లింగంపల్లిలోని మానసా ఎన్‌క్లేవ్‌లోని డ్రైనేజీ పనులను బీఆర్ఎస్ యువజన నాయకులు ముఠా జైసింహ, రాంనగర్ డివిజన్ అధ్యక్షులు రావులపాటి మెజేస్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. డివిజన్ ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్‌రెడ్డి, నాయకులు సత్యనారాయణ, శివకుమార్, జయదేవ్, మన్నెంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన అందిస్తున్నాం



సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ రవిచారి తదితరులు

ముషీరాబాద్: దేశానికి నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత మచ్చ లేని, అవినీతి రహిత పాలన అందిస్తున్నారని తొమ్మిదేళ్ల పాలనలో మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు, రైతులకు ఏటా రూ.6వేల కోట్ల నిధి, ఎరువుల సబ్సిడీ లాంటి ఎన్నో పథకాలను తీసుకొచ్చారని రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ రవిచారి అన్నారు. శనివారం రాంనగర్ డివిజన్ మేదర బస్తీలో బహిరంగ సభలు నిర్వహించాలని బీజేపీ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు సభను నిర్వహించారు. బీజేవైఎం ముషీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నవీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్, బీజేవైఎం సికింద్రాబాద్ అధ్యక్షుడు శివాజీలు హాజరై ప్రసంగించారు.

- ప్రధాని ప్రజల కోసం రోజుకు 18 గంటలు శ్రమిస్తున్నారని గ్రామ పంచాయతీలు, స్థానిక సంస్థల్లో కేవలం కేంద్రప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. గ్రామాల్లో ఎల్‌ఈడీ లైట్లు, సీసీరోడ్లు, రైతు వేదికలు, వైకుంఠదామాలు లాంటి అభివృద్ధి పనులు కేంద్రం నిధులతోనే ఏర్పాటు అవుతున్నాయన్నారు.
- కరోనా విపత్తు సమయంలో పేదలు ఎవరు ఆకలితో అలమటించొద్దనే మూడేళ్లుగా పేదలకు ఉచితంగా ఐదు కిలోల బియ్యం కేంద్రం అందిస్తోందన్నారు.
- గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బీజేపీ కీలక పాత్ర పోషించిందని పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లుకు అనుకూలంగా బీజేపీ ఓటు వేసినందుకే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.
- తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కోట్లాది నిధులు కేటాయిస్తోందన్నారు.
- గతంలో ఎరువుల బస్తాల కోసం రైతులు క్యూలో చెప్పులు, పాస్‌బుక్‌లు పెట్టేవారని రైతులకు ఎరువుల బాధలు తీర్చేందుకు ఎప్పుడో మూతబడ్డ రామగుండం ఎరువుల కర్మాగారానికి రూ. 6,300 కోట్లు కేటాయించి ప్రధాని తిరిగి ప్రారంభించారన్నారు.
- విద్యుత్ అవసరాలను తీర్చేందుకు రామగుండం ఎన్‌టీపీసీ ద్వారా రూ.8,500 కోట్లతో నాలుగు వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని మంజూరు చేశారన్నారు. బీజేపీ నాయకులు పూసరాజు, రాజశేఖర్, శక్తిసింగ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో బీఆర్ఎస్ విఫలం..



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సుభాష్ తదితరులు

కవాడిగూడ: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.వి.సుభాష్ ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. శనివారం కవాడిగూడ డివిజన్‌లోని శివాజీచౌక్ చౌరస్తాలో ముషీరాబాద్ బీజేపీ కన్వీనర్ ఎం.రమేష్‌రాం ఆధ్వర్యంలో ప్రజాగోసా, బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్.వి.సుభాష్‌తో పాటు కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, గాంధీనగర్ కార్పొరేటర్ పావనివినయ్ కుమార్, మహంకాళి జిల్లా నగర ప్రధాన కార్యదర్శి సీ.కె.శంకర్‌రావు, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షులు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు కె.పరిమళ్‌కుమార్, రంగరాజ్‌గౌడ్, వెంకటేష్, సదానంద్‌ముదిరాజ్, సురేష్‌ముదిరాజ్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 వేల కేంద్రాల్లో 15 రోజుల పాటు అన్ని నియోజకవర్గాల్లో కార్నర్ మీటింగ్‌లు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించనున్నట్లు పేర్కొన్నారు. కవాడిగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఎంసీ మహేందర్‌బాబు, నగర నాయకులు కృష్ణహరి, రవీందర్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షులు సాయిచంద్, నాయకులు చంద్రయ్యగౌడ్, అంజనీకుమార్, రమేష్‌గౌడ్, నర్సింహ్మాచారి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అవంతి పీజీ కళాశాలలో ఫ్రెషర్స్ డే



బహుమతులు అందజేస్తున్న ఓయూ ప్రొఫెసర్ రెడ్యానాయక్

కాచిగూడ: ముసారాంబాగ్‌లోని అవంతి పీజీ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. సీనియర్ విద్యార్థులు జూనియర్స్‌లో ఉండే భయాన్ని పోగొట్టేలా అందరూ కలిసి డ్యాన్సులు చేస్తూ.. సందడి చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ఉస్మానియా యూనివర్సిటీ వీసీ టూ ఓఎస్‌డీ ప్రొఫెసర్ రెడ్యానాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి యువతే పెట్టుబడి అని సంస్కారమిళిత విద్యను అభ్యసిస్తూ.. విద్యార్థులు సమాజం గుర్తించేలా ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు మారాల్సిన అవసరం ఉందన్నారు. ప్రొఫెషనల్ సింగర్ భానుప్రకాష్, ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు, కళాశాల సెక్రటరీ సాయిరాం, డైరెక్టర్ (హెచ్‌ఆర్) డాక్టర్ జయప్రద, ఎంబీఏ హెచ్‌ఓడీ రేణుక, ఎంసీఏ హెచ్‌ఓడీ నవీన్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతపై విద్యార్థుల ప్రతిజ్ఞ



ప్రతిజ్ఞ చేయిస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

అంబర్‌పేట: విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అవసరమని అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం అంబర్‌పేట డివిజన్ బాపూనగర్‌లోని ప్రగతి విద్యానికేతన్‌లో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం జరిగింది. దీనికి కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చెత్త సేకరించే ఆటో రిక్షాలకే చెత్తను వేయాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. దోమల నివారణకు ఇంటి ఆవరణ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ మధుసూదన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

కాచిగూడ: తండ్రి మందలించడంతో ఓ యువకుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం... పురానాహవేలి ప్రాంతానికి చెందిన ప్రైవేట్ ఉద్యోగి ఎండీ సమీఖాన్ (22) ఉప్పుగూడ - ఫలక్‌నుమా రైల్వే స్టేషన్ల మధ్య రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

మృతదేహాన్ని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'రైతులకు విద్యుత్ సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం'



ఇందిరాపార్కు విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న వైఎస్ఆర్‌టీపీ నేతలు

కవాడిగూడ: రైతులకు నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తామని వాగ్దానాలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్ఆర్‌టీపీ ముషీరాబాద్ నియోజకవర్గం కో-ఆర్డినేటర్ ఆకుల ప్రవీణ్ ఆరోపించారు. అప్రకటిత విద్యుత్ కోతలతో రాష్ట్రంలో రైతులు అల్లాడుతున్నారని పంటలు ఎండిపోయి అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఆదేశాల మేరకు శనివారం ఇందిరా పార్కు విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందించి ప్రభుత్వం తమ చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్‌టీపీ నేతలు ఆయూబ్‌ఖాన్, మునిరాంనాయుడు, నర్సింహులు యాదవ్, మహ్మద్ ఫయాజ్, మహ్మద్ జమీల్, మహ్మద్ ఫైజల్, మహ్మద్ జావెద్, సదాబ్‌ఖాన్, మహ్మద్ అఖిల్, రాధాకృష్ణ, మహేష్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

'రైతుల సంక్షేమం పట్టని బడ్జెట్'



మాట్లాడుతున్న పీఎంసీ జాతీయ కన్వీనర్ సత్యబాబుబోస్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2023-24 వార్షిక బడ్జెట్‌లో దళితులు, ఆదివాసీలు, రైతుల సంక్షేమం పట్టని బడ్జెట్‌గా ఉందని పీపుల్స్ మానిటరింగ్ కమిటీ (పీఎంసీ) జాతీయ కన్వీనర్ సత్యబాబుబోస్ విమర్శించారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పీఎంసీ, తెలంగాణ అగ్రి నెట్‌వర్క్, సీబీజీఏల ఆధ్వర్యంలో బడ్జెట్‌పై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సత్యబాబుబోస్ మాట్లాడుతూ.. గత బడ్జెట్‌లో దళితబంధు అమలుకు రూ. 17,500 వేల కోట్లు కేటాయించి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. ప్రస్తుత బడ్జెట్‌లో రూ. 17 వేల కోట్లు కేటాయించారన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ కేటాయింపులో చిత్తశుద్ధిని ప్రదర్శించాలని ఆయన హితవు పలికారు. పీఎంసీ రాష్ట్ర కన్వీనర్ శివలింగం, రైతు స్వరాజ్య వేదిక కన్నెగంటి రవి, కెవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్‌బాబు, రైతు సంఘం సహాయ కార్యదర్శి శోభన్‌నాయక్, శ్రీశైలం, మధుబాబు, రాంబాబు, తదదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: కార్పొరేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేయాలని ఎస్.వేణుగోపాల్ అన్నారు. ప్రైవేటీకరణ విధానాలు ప్రస్తుతం మన జీవితాలను దుర్భర స్థితికి నెట్టి వేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ (ఎంఎల్) క్రాంతి, సీపీఐ(ఎంఎల్) రామచంద్రన్, సీపీఐ(ఎంఎల్) ప్రతిఘటనల ఆధ్వర్యంలో సామ్రాజ్యవాదం, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా సదస్సు జరిగింది. 1991లో నాటి ప్రధాని పీ.వీ.నరసింహారావు తీసుకువచ్చిన నూతన ఆర్థిక, పారిశ్రామిక, సరళీకరణ విధానాలు సామ్రాజ్యవాద ప్రయోజనాలకు పెద్దపీట వేశాయని ఆరోపించారు. ప్రస్తుతం అదే పరిస్థితి కొనసాగుతుందని విమర్శించారు. బుద్ధ సత్యనారాయణ, అఖిల భారత విప్లవ మహిళా సంఘం కన్వీనర్ పద్మ, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు చిట్టిబాబు, పీవైఎల్ రాష్ట్ర నాయకులు సంతోష్‌నాయక్, ప్రభాకర్, షేక్ షవాలీ, కేఎండీ అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన చేపట్టాలని వినతి



వైఎస్ఆర్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డితో కర్రి వేణుమాధవ్

ముషీరాబాద్: జనాభా లెక్కల సేకరణలో బీసీ కులగణన కూడా చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ విజయసాయిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. బీసీ కులగణన చేపట్టాలని వైఎస్ఆర్‌సీపీ ఎంపీలు పార్లమెంట్‌లో కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. బీసీల డిమాండ్లపై వైఎస్ఆర్‌సీపీ ఎంతో చిత్తశుద్ధితో పోరాటం చేస్తుందని విజయసాయిరెడ్డి ఈ సందర్భంగా కర్రి వేణుమాధవ్‌కు వివరించారు.

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు



పోలీస్ అధికారులకు సమస్యను వివరిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

కాచిగూడ: శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పోలీస్ అధికారులకు సూచించారు. శనివారం కాచిగూడ డివిజన్ మున్నూరుకాపు భవన్ వెనుక రోడ్డు కుద్బిగూడలో చేపట్టిన అభివృద్ధి పనులను కొంత మంది కూల్చివేశారని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ రోడ్డులో అక్రమ పార్కింగ్‌తో పాటు మందుబాబులు అడ్డాగా మార్చుకుంటున్నారన్నారు. రూ.1.50లక్షల నిధులతో గోడ నిర్మాణం చేయించగా.. మందుబాబులు గోడ నిర్మాణాన్ని కొంత వరకు కూల్చివేశారన్నారు. పక్కనే వైన్‌షాపు ఉండటంతో తాగుబోతులు ఈ ప్రాంతాన్ని అడ్డగా మార్చుకుని రోడ్లపైనే తిష్టవేస్తూ స్థానికులు, పాదచారులు, వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పోలీస్ పికెటింగ్ ఏర్పాటు..

ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆదేశాల మేరకు రోజూ పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేసి, ప్రత్యేకంగా కొద్ది రోజుల పాటు పోలీస్ పికెటింగ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కాచిగూడ ఇన్‌స్పెక్టర్ రామలక్ష్మణరాజు పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కేసులు బుక్ చేస్తామని ఆయన హెచ్చరించారు. రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలను అక్రమ పార్కింగ్ చేస్తూ.. ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని వాహనదారులకు సూచించారు. బీఆర్ఎస్ కాచిగూడ డివిజన్ అధ్యక్షుడు ఎర్ర భీష్మదేవ్, సత్యేందర్, నర్సింగ్‌బాబు, ప్రశాంత్, శివగణేష్, క్రాంతి, మహేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను గడపగడపకు తీసుకెళ్తాం



కరపత్రాలు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నేతలు

కవాడిగూడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి రాహుల్‌గాంధీ దేశంలో భారత్ జోడో యాత్ర, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో 'హాత్ సే హాత్ జోడో' యాత్రను నిర్వహిస్తున్నట్లు యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ యాదవ్ తెలిపారు. ఈ యాత్రలకు అన్ని వర్గాల ప్రజల నుంచి మంచిస్పందన వస్తుందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. శనివారం ముషీరాబాద్ నియోజకవర్గం కవాడిగూడ, దోమలగూడలోని హాత్ సే హాత్ జోడోయాత్రను నిర్వహించారు.

- డివిజన్‌లోని బందానగర్, జ్యోతినగర్, దేవీప్రసాద్‌బాగ్, గగన్‌పహాడ్‌లో జరిగిన కార్యక్రమంలో అనిల్‌కుమార్‌యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమానికి ప్రజల నుంచి మంచిస్పందన వస్తోందన్నారు. కాంగ్రెస్ నాయకులు శ్రీరాములయాదగిరి, ఎ-బ్లాక్ అధ్యక్షులు వీ.డీ.కృష్ణ, నగర కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, పాశం అనిల్‌కుమార్‌యాదవ్, ప్రభాకర్, చంద్రశేఖర్, డివిజన్ అధ్యక్షులు ధర్మేందర్, మాజీ అధ్యక్షుడు సాయిబాబా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'దోపిడీ వర్గం కూలడానికి వర్గ పోరాటమే శరణ్యం'



సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కాశీం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: దోపిడీ వర్గం కూలిపోవడానికి ఈ ప్రపంచంలో వర్గ పోరాటం తప్ప మరో మార్గం లేదని ప్రొఫెసర్ కాశీం అన్నారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన పొలిటికల్ సెంటర్ ఆవిర్భావ సదస్సును సందర్భంగా బహుజన శ్రామికవర్గ ప్రజాస్వామ్య ప్రణాళికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రపంచంలో సామ్యవాదం దేశంలో బ్రహ్మనిజం జ్ఞానాన్ని ఎవరికి అందకుండా చేస్తున్నాయని విమర్శించారు. ప్రతి మనిషి చైతన్యం తన అస్తిత్వం పైనే ఆధారపడి ఉంటుందన్నారు.


- మార్క్స్ సిద్ధాంతాన్ని భారతదేశ పరిస్థితులకు అనుగుణంగా అన్వయించలేదని అలా జరిగితే ఈ దేశంలో మార్పు వచ్చేదన్నారు.
- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కుల నిర్మూలన గురించి శాస్త్రీయంగా చెప్పారని మెజార్టీ కులాలైన బహుజనులకు రాజ్యాధికారం రావాలని అప్పుడే సంపద వారికి దక్కుతుందని ఆనాడే అంబేద్కర్ చెప్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదిపత్య కులాల యాజమాన్యంలో రాజకీయ పార్టీలు రావడం మూలానే 85 శాతం బహుజన ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు.
- బహుజన పొలిటికల్ సెంటర్ రూపొందించిన బహుజన శ్రామికవర్గ ప్రణాళిక అన్ని కమ్యూనిస్టు పార్టీల ప్రణాళిక కంటే సరళంగా ఉందన్నారు. బహుజన కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి కె.పర్వతాలు, లెఫ్ట్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరు మురళీ, సీపీఐఎంఎల్ రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్, ఎంసీపీఐ రాష్ట్ర కార్యదర్శి రవి, భారత్ బచావో జాతీయ నాయకులు ఎంఎఫ్ డాక్టర్ గోపినాథ్, నాయకులు సిద్ధిరాములు, గాజుల శ్రీనివాస్ తదితరులు హాజరై ప్రసంగించారు.

ఘనంగా పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి



బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూస రాజు ఆధ్వర్యంలో..

కవాడిగూడ: పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలను శనివారం భోలక్‌పూర్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూస రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దీన్ దయాల్ ఉపాధ్యాయ చేసిన సేవా కార్యక్రమాలతో పాటు పార్టీ అభివృద్ధికి చేసిన కృషి ప్రతీ బీజేపీ కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సదానందంముదిరాజ్, మహంకాళీ జిల్లా కార్యదర్శి శంకర్, డివిజన్ అధ్యక్షులు బద్రినారాయణ, అరుణ్, సాయిచరణ్, రవి, కృష్ణ, రామారావు, శ్రీకాంత్, రాజశేఖర్‌యాదవ్, ఉమేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్

చిక్కడపల్లి: మానవసేవ చేయడమే సరైన జీవన విధానమని చెప్పిన గొప్ప సిద్ధాంతకర్త దీన్‌దయాళ్ అని గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్ అన్నారు. శనివారం గాంధీనగర్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్న వారి నోర్లు మూయించడానికి 'ఏకాత్మతా మానవతవాదం' సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన గొప్పనాయకుడని కార్పొరేటర్ కొనియాడారు. బీజేపీ నగర యువనాయకులు ఎ.వినయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షులు రత్నసాయిచంద్, శ్రీకాంత్, ఉమేష్, సురేందర్, ఎస్‌ఆర్‌టీ భరత్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

'అంకితభావం, నిబద్ధత రమణాచారి ప్రత్యేకత'



రఘుశ్రీని సన్మానిస్తున్న జ్వాల నరసింహారావు తదితరులు

చిక్కడపల్లి: ఒక వ్యక్తి పుట్టిన రోజు వారం రోజుల పాటు నిర్వహించుకోవడం అరుదని అంకితభావం, నిబద్ధతకు నిదర్శమైన వ్యక్తే రమణాచారి అని సీఎం ప్రజా సంబంధాల అధికారి జ్వాల నరసింహారావు అన్నారు. శనివారం సాయంత్రం త్యాగరాయగానసభలోని లలిత కళావేదికపై గానసభ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి జన్మదిన సప్తాహంలో భాగంగా కవి సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కవి రఘుశ్రీ సారథ్యంలో 30 మందికి పైగా కవులు వివిధ అంశాలపై తమ కవితలు చదివారు. కళా జనార్ధనమూర్తి, బీవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవిప్రసాద్, ప్రసాద్, సాహితీకిరణం పత్రిక సంపాదకులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.